

Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 14 గురువారం సంపుటి : 28 సంచిక : 270


# విశ్రాంత ఐ ఏ ఎస్ కీ.శే. దానం సేవలు చిరస్మరణీయం



**- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 13): వివిధ హొదాల్లో రాష్ట్ర ప్రజానీకానికి దివంగత విశ్రాంత ఐ ఎ ఎస్ దానం అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. విశ్రాంత ప్రిన్సిపల్ సెక్రటరీ కీ.శే.బొమ్మాజి దానం తృతీయ వర్ధంతి కంభం మండలం పెద్ద నల్లకాల్వ గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే రాంబాబు, దానం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన బాసటగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆలయాల నిర్వహణ హిందువులకు అప్పగించాలి




**- హైందవ శంఖారావం కరపత్రాన్ని ఆవిష్కరణ**

అగ్ని న్యూస్,మార్కాపురం( నవంబర్ 13): రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణ హిందూ సంఘాల ప్రతినిధులకు అప్పగించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణం లోని నెహ్రూ బజార్లో గల శ్రీ సాయి కళ్యాణ మండపం నందు నిర్వహించిన హిందూ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయాల నిర్వహణ హిందువులకే అప్పచెప్పాలని,ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. మార్కాపురం చుట్టూ పక్కల అనేక గ్రామాల్లో దేవాలయ ఆస్థులు అన్యాక్రాంతము అయి ఉన్నాయని దేవాలయాలు ధూప దీప నైవేద్యాలు కూడా 2లో

# చెన్నకేశవ స్వామి తెప్పోత్సవానికి తరలి వచ్చిన భక్తులు





**- పాల్గొన్న ఎమ్మెల్యే కందుల దంపతులు**

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 13): మారికాపుర శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తెప్పోత్సవం పుష్కరిణిలో వైభవంగా జరిగింది. తెప్పోత్సవం కు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీసమేతంగా ఉత్సవం లో పాల్గొన్నారు. తెప్పోత్సవం వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ చప్పిల్లి కనకదుర్గ,ఆమె కుటుంబ సభ్యులు ఉత్సవం లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దంపతులకు, డాక్టర్ కనకదుర్గ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీసు పహారా మధ్య స్వామి వారి తెప్పోత్సవం పుష్కరిణిలో కన్నులపండువగా జరిగింది. భక్తుల 2లో

# నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా బంగారు బాలోత్సవాలు



**- కలెక్టర్ తమీమ్ అన్సారియా**

అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 13): నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు బంగారు బాల్యం కార్యక్రమం క్రింద బంగారు బాలోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. వారోత్సవాల నిర్వహణ, భాగస్వామ్యం,ఏర్పాట్ల పై బుధవారం ప్రకాశం భవనం నుంచి మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారం రోజులపాటు బంగారు బాల్యానికి శ్రీకారం – బాలోత్సవాలతో ప్రారంభం, మన హక్కులు తెలుసుకుందాం, మనకోసం మనం, మా పిల్లలు – మా బాధ్యత, సదా బాలల సేవలో, మా కళలు–మా స్వప్నాలు, చేయి చేయి కలుపుదాం–బంగారు బాల్యాన్ని అందిద్దాం అనే ఇతివృత్తాలతో ప్రత్యేక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజూ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తూ ర్యాలీలు, కమ్యూనిటీ మీటింగ్స్,అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బాలల హక్కులు, వాటి పరిరక్షణకు ఉన్న చట్టాలు, ప్రభుత్వ పథకాలు, వాటిని పొందేందుకు అర్హతలు, తదితర అంశాలపై విస్తృత స్థాయిలో సమాజంలోని అన్ని వర్గాలకు అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి పోటీలలో విజేతలకు జిల్లా స్థాయిలోనూ పోటీలు నిర్వహించి ఈ నెల 20వ తేదీన ఒంగోలులోని మినీ స్టేడియంలో ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు.విజేతలైన విద్యార్థులతో పాటు ఆయా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న అధికారులకు కూడా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కేవలం వారోత్సవాలతోనే సరిపెట్టకుండా జిల్లాలోని 0–18 ఏళ్ల బాలల హక్కుల పరిరక్షణ, వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేసేలా సంబంధిత శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నెలా మొదటి శుక్రవారం గ్రామ స్థాయి కమిటీ సమావేశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 2లో

## చెన్నకేశవ స్వామి తెప్పోత్సవానికి తరలి వచ్చిన భక్తులు

మొదటి పేజి తరువాయి

జయజయధ్వానాల నడుమ, గోవింద నామ స్మరణ మార్మోగుతుండగా, స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేతంగా హంస వాహనంపై పుష్కరిణిలో విహరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో సాగిన తెప్పోత్సవం కు సిఐ సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదు బాబు తదితరులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ నారాయణ రావు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా బంగారు బాలోత్సవాలు

మొదటి పేజి తరువాయి

రెండో శుక్రవారం మండల, మూడో శుక్రవారండివిజన్, నాలుగో శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఉంటుందన్నారు. స్కూల్ నుంచి డ్రాప్ ఔట్, బాల కార్మిక, బాల్య వివాహం, అనారోగ్యాల బారిన పడే బాలలను గుర్తించి ప్రతి ఒక్కరి పరిస్థితికి తగినట్లుగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని స్పష్టం చేశారు. పేదరికంలేని ఆంధ్రప్రదేశ్ అవతరించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా విద్యావంతమైన, ఆరోగ్యకరమైన, బాల్య వివాహ రహితమైన, బాల కార్మిక రహితమైన ప్రకాశం జిల్లా కూడా ఆవిష్కృతమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి డివిజన్లోనూ ఒక మండలాన్ని ఎంపిక చేసి అందులోని గ్రామాలన్నీ చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామాలుగా మార్పు చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ దిశగా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డి.ఆర్.ఓ. బి.చినఓబులేసు, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, మెప్మా పి.డి. రవికుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, డి.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, డి.సి. హెచ్. ఎస్. సూరిబాబు,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీదేవి, జడ్పీ సి.ఈ.ఓ.చిరంజీవి, బి.సి. సంక్షేమ అధికారి అంజల, రిమ్స్ సూపరింటెండెంట్ జమున, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలతోనూ

పిల్లల బంగారు బాల్యం కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో, బాల్య వివాహ రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కృతమవడంలో ప్రైవేటు పాఠశాలలు కూడా కలిసిరావాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో బుధవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బంగారు బాలోత్సవాలను పండుగ వాతావరణంలో అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని వారికి సూచించారు. విద్యతోపాటు బాలల ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలని, డ్రాపవుట్స్ లేకుండా చూడాలని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పిల్లలందరితో ప్రతిజ్ఞ చేయించాలని చెప్పారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, నిర్వాహకులు పాల్గొన్నారు.

పంతులు

మెస్

ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## ఆలయాల నిర్వహణ హిందువులకు అప్పగించాలి

మొదటి పేజి తరువాయి

నోచుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలని, దేవాలయాల పరిసరాలలో దుకాణాలు హిందువులకి అప్పచెప్పాలి అని, ట్రస్ట్ బోర్డుల్లో రాజకీయ ప్రమేయం లేని హిందూ భక్తులను నియమించాలని డిమాండ్ చేశారు.గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని,ఈ సమస్యల పరిష్కారానికి జనవరి 5 న విజయవాడలో హైందవ శంఖారావం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శంఖారావం కు మార్కాపురం, చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా హిందువులు తరలివచ్చి తమ శక్తి ప్రదర్శన చేసి హిందూ ధర్మం పట్ల జరుగుతున్న అన్యాయాలను పరిష్కరించు కోవడానికి ముందడుగు వేయవలసిందిగా అనేకమంది కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పుల్లయ్య, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వీర రావు, బిజెపి నాయకులు పివి కృష్ణారావు,రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి,మానవత జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి,పట్టణ బిజెపి మహిళ అధ్యక్షురాలు మిరియాల వాసవి ప్రియ, నాయకులు తంగిరాల కిషోర్ రెడ్డి, జె. రామ గోపాల్, దశరథ రామిరెడ్డి, తంగిరాల పద్మావతి, భీమనబోయిన నారాయణ, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల ల అభివృద్ధికి కృషి చేయండి



### ఏపియంఎస్ఐడిసి చైర్మన్ ను కోరిన బిజెపి ఇన్చార్జి పివి కృష్ణ రావు

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 13): మంగళగిరిలో ఏపీ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావును, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు కలిసి మార్కాపురం నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలపై సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురంలో జిల్లాస్థాయి ప్రభుత్వ వైద్యశాల ఉన్నప్పటికీ గతంలో కంటే ఓపీలు గణనీయంగా పెరగటం వల్ల వైద్యశాలలో సౌకర్యాలు సరిపోవటం లేదని వైద్యశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని సూచించారు. పొదిలి పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలల్లో కూడా ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమకూర్చాలని విన్నవించారు. అలానే మీరు మార్కాపురం నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాల లను సందర్శించి వైద్యశాల ల అభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు.

## భారీ వర్షంలో అన్న ప్రసాద వితరణ



అగ్ని న్యూస్,పొదిలి (నవంబర్ 13): స్థానిక శివాలయంలో అయ్యప్పస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భారీ వర్షం పడుతున్నప్పటికీ అయ్యప్ప భక్తులతో పాటు సకల మాలధారణ చేసిన స్వాములకు దాత ఓరుగంటి వెంకటరామయ్య సహకారంతో అన్నప్రసాధ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉభయ దాత ఓరుగంటి వెంకటరామయ్య, అయ్యప్ప దేవస్థానం గురుస్వామి యక్కలి శేషగిరి లు స్వాములకు దగ్గరుండి అన్నప్రసాద వితరణ చేశారు. భారీవర్షంలో అన్న ప్రసాద వితరణకు సకల మాలధారణ స్వాములు భారీగా హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



**– తహసిల్దార్ కు వినతి**

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 13): ముండ్లపాడు గ్రామంలో జరిగిన గ్రామసభలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కురుకుంద సాంబశివ నాయుడు, గ్రామస్థులు కలిసి ముండ్లపాడు, బురుజుపల్లె వెంకటాపురం గ్రామాల్లో ఉన్న హిందూ స్మశాన వాటికలు దురాక్రమణకు గురయ్యాయని , వెంటనే దురాక్రమణలను తొలగించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని గిద్దలూరు తహసీల్దార్ యం.ఆంజనేయరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 13): బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎడవల్లి బాలును నియమించినట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు ఆదేశాల మేరకు ఎడవల్లి బాలును నియమించి నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధన బోయిన అరుణ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కంది పంటలో రక్షణపై రైతులకు అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 13): మండలంలోని రామచంద్రాపురం, చెన్నారాయునిపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎ ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు రైతులతో కలిసి కంది పొలాన్ని పరిశీలించడం జరిగింది. తదనంతరం రామచంద్రాపురం, చెన్నారాయునిపల్లి గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి కంది పంటలో రైతులకు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అపరాల పంటలో కంది పంట ముఖ్యమైనదని అయితే కంది పంటలో పూత, పిందె, కాయ దశల యందు గూడు చేసుకొని, లోపలి భాగాలను తిని పంటకు హాని కలిగిస్తుందని వివరించారు. దీని ఉధృతి బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50శాతం ఈ సి 300 ఎంఎల్ లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్ 50 మి . లీ పిచికారీ చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందని తెలిపారు. రామచంద్రాపురం, చెన్నారాయునిపల్లి గ్రామాల యందు పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు కంది, మినుము, కొర్ర, సజ్జలు, శనగ, పెసర, బొబ్బర్లు వంటి పైర్లు సాగు చేసుకోవాలని తెలియజేసారు. వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్.ఓ రమేష్,రామచంద్రాపురం, చెన్నారాయునిపల్లి రైతు సేవా కేంద్రం సిబ్బంది ఖైరున్ బీ, సుబ్బమ్మ, రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్13):స్థానిక శాఖా గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాల పోస్టర్స్, కరపత్రాలు, ఫ్లెక్సీ లను యం పి డి ఓ ఆర్ చెన్నారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ యం. ప్రసన్న కుమారి, గ్రంథపాలకురాలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## తహసీల్దార్ ను కలిసిన ఆటోనగర్ సభ్యులు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 13): పట్టణం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రహరి గోడకు ఆనుకుని గత 18 సంవత్సరాలుగా వివిధ రకాల పని వారు మెకానిక్ లు, ఎలక్ట్రీషియన్ లు, చేతి వృత్తి వారి బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రహరీ గోడ కట్టాలని వారిని వైద్యశాల అధికారులు తక్షణమే ఖాళీ చేయమని నోటీసులు అందజేశారు. దీంతో తాము ఎక్కడికి పోవాలని వారు వారి కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ప్రత్యామ్నాయం స్థలం చూపించాలని లేకపోతే అక్కడ 60 కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ఆటోనగర్ లా స్థలం కేటాయించి వారిని ఆదుకోవాలని యర్రగొండపాలెం తహశీల్దార్ బాల కిషోర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ బాల కిషోర్ బాధితులతో మాట్లాడుతూ వినతిపత్రాన్ని అందుకొని వారికి తగు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 416 వ జయంతి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం( నవంబర్ 13): పట్టణం లోని యక్కలి వారి వీధిలోజగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 416వ జయంతి కార్యక్రమంలో కార్తీక వన భోజన కార్యక్రమం జరిగినది. ఇమ్మడిశెట్టి రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు మత్తలూరి మల్లికార్జున చారి, మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణ గౌడ్,మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ జమ్మోజు వెంకటేశ్వర చారి, లింగాల భవాని శంకర్, జమ్మూజు సుబ్రమణ్యం, బీసీ నాయకులు గజ్జ వెంకటేశ్వర గౌడ్, లింగాల సత్యనారాయణ చారి, అడుసుమల రామచంద్రరావు, తదితర మహిళా భక్తులుపాల్గొన్నారు.

## వై.కొత్తపల్లి, వాదంపల్లిలో పొలం పిలుస్తోంది




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్13): మండలంలోని వై.కొత్తపల్లి, వాదంపల్లి గ్రామాల లోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది,మినుము, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.వి.శేషరెడ్డి మాట్లాడుతూ రబీలో సాగు చేస్తున్న మినుము, శనగ మొక్కజొన్న,జొన్న, మిరప పంటలకు రైతు సోదరులే పంటల బీమా పథకం కింద డబ్బులను మీసేవ కేంద్రాలు లేదా సి ఎస్ సి సెంటర్స్ నందు డిసెంబర్15 లోపు ప్రీమియం కట్టి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ పథకం కింద రైతులు చెల్లించవలసిన ప్రీమియం ఎకరానికి మినుము 103, శనగ 368,మొక్కజొన్న 105,జొన్న 60,మిరప 525 రూపాయిలు చెల్లించాలని క్రాప్ ఇన్సూరెన్స్ కి నమోదు చేసుకునే రైతు సోదరులు తప్పనిసరిగా పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఫోన్ నెంబర్ రైతు సేవ కేంద్రం సిబ్బంది దగ్గర నుండి పంట నమోదు సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకొని ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్. మాల్యాద్రి రెడ్డి ,డి. ధనేశ్వర నాయక్, ఆయా గ్రామ విఏఏ లు టి. కృష్ణవేణి, సిహెచ్ వివేక్ శిశిర,రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 1008 దీపాలతో శివపార్వతులకు ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం ( నవంబర్ 13): కార్తీకమాసం సందర్భంగా యర్రగొండపాలెం లోని మదర్ థెరిస్సా ఒకేషనల్ జూనియర్ కాలేజీలో 1008 దీపాలతో శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కాలేజి కరస్పాండెంట్, జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం అధ్యక్షులు, సుద్దకురవ తాండా సర్పంచ్ బి.వెంకటేశ్వర్లు నాయక్, కాలేజీ సిబ్బంది విజయలక్ష్మి, బంగారయ్య, ఝాన్సి, సుజాత, త్రివేణి బాయి, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గిద్దలూరు లో విదేశీ అతిథుల సందడి



అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 13): గిద్దలూరు లో విదేశీ అతిథుల సందడి నెలకొంది. పట్టణ శివార్లలో ఉన్న పొలాలలో  ఒక్కసారిగా విచిత్రమైన కొంగలు రావడంతో అక్కడ పొలాలలో ఉన్న రైతులు కంగుతిన్నారు. ఇవి ఆస్ట్రేలియాకు చెందిన పెయింటెడ్ స్టార్క్ (ఎర్ర కాళ్ళ కొంగల ) జాతికి చెందిన కొంగలు. ఆస్ట్రేలియా నుంచి మన దేశానికి సంతానోత్పత్తి కోసం వేల కిలోమీటర్లు దాటి వస్తాయి. రంగురంగుల రెక్కలు పొడుగాటి ఎర్రని ముక్కు పెద్ద శరీరం పెద్ద కళ్ళతో చూపులకు ఎంతో సంతోషాన్ని ఎలా ఉండే ఈ పక్షులు స్పందనలు చేస్తాయి. అరుదైన పక్షులు మొట్టమొదటిసారిగా గిద్దలూరు పరిసరా ప్రాంతానికి రావడం ఇదే ప్రథమం. అయితే ఈ పక్షులు రాచర్ల మండలం లోని గౌతవరం గ్రామ చెరువుకు ప్రతి ఏటా వచ్చేవని స్థానికులు చెబుతున్నారు.

# మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 13): ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్మిన ఒక వ్యక్తి పై కేసు నమోదు చేసి అతని వద్ద నుండి 8 క్వార్టర్లు మద్యం ను స్వాదీనం చేసుకొని అతనిని అదుపులోనికి తీసుకోవడం జరిగిందని ఎస్సై చౌడయ్య తెలిపారు.ఇంకా మండలం లో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మే వారు ఉంటె ప్రజలు సహకరించి పోలీస్ వారికీ తెలియజేయాలని ఎస్సై కోరారు.



## మునిసిపల్ ఎఈ గా భూపాల్ రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 13): మార్కాపురం మున్సిపల్ ఏఈ గా తిరుమలరెడ్డి భూపాల్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మార్కాపురం మండలం నికరంపల్లి గ్రామానికి చెందిన వారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నియోజకవర్గ సమస్యలపై యామిని శర్మ కు వినతి పత్రం



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 13): మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలపై బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు బుధవారం ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ కు విజయవాడ పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో నెలకొన్న పరిస్థితులపై కొద్ది సేపు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం లో భాగస్వామిగా ఉన్నప్పటికీ కార్యకర్తలకు న్యాయం చేయలేని పరిస్థితిలో ఉన్నామని వివరించారు. అనంతరం వినతి పత్రాన్ని యామిని శర్మ, దిలీప్ లకి అందచేశారు.



# నల్లమల ఘాట్ రోడ్ లో నిలిచిన ట్రాఫిక్



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (నవంబర్ 13): కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి నల్లమల ఘాట్ లో ట్రాఫిక్ జామ్ అయింది. సాయంత్రం నుంచి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో ప్రయాణికులు గంటల తరబడి ఘాట్ మార్గంలోనే నరకయాతన పడ్డారు. ముఖ్యంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నల్లమల్ల అడవుల్లో ఘాట్ రోడ్లో వాహనము సైడ్ పోవడంతో వీటన్నిటికీ కారణమని తెలుస్తోంది. భారీ వాహనాలు అటు ఇటు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇక శ్రీశైలంకు వెళ్లే ప్రయాణికులతో పాటు గుంటూరు. విజయవాడ  దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

# ఈ నెల 21 న హైదరాబాద్ కు రాష్ట్రపతి ముర్ము



(అగ్ని ప్రతినిధి,హైదరాబాద్)హైదరాబాదు లో రెండు రోజులపాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ఖరారైంది. ఈ నెల 21, 22 తేదీల్లో హైదరాబాదులో రాష్ట్రపతిద్రౌపది ముర్ము పర్యటిస్తారు. 21 న సాయంత్రం హాకీంపేట విమానాశ్రయానికి చేరుకోని, అక్కడి నుంచి నేరుగా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవానికి హాజరుకానున్నారు. తర్వాత హైటెక్ సిటీ లోని శిల్పకళా వేదికలో 22 వ తేదీన లోక్ మంతన్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని రాష్ట్రపతి కార్యాలయం వర్గాలు తెలిపాయి.



# కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేత



అగ్ని న్యూస్, కనిగిరి (నవంబర్ 13): రహదారుల విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు ఆక్రమణలు తొలగింపు పై దృష్టి సారించారు. కనిగిరి పట్టణం లోని చెప్పులు బజార్, ఓబి రోడ్డు, పాముర రోడ్డులో రహదారులకు ఆక్రమించుకొని నిర్మించిన కట్టడాలను జెసిబి యంత్రాలతో బుధవారం అధికారులు తొలగించారు ఆక్రమణ వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తుండడం వల్ల రహదారుల విస్తరణకు అధికారులు చర్యలు చేపట్టారు.దీంతో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఎస్ స్వర్ణకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ టి శ్రీరామ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)